
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 15-2-2022 www.prajajyothinews.com పేజీలు : 10



## లక్ష్మి నరసింహ స్వామి వారి హుండీ ఆదాయం 13,08,802 రూపాయలు

**మఠంపల్లి ఫిబ్రవరి 14 ప్రజాజ్యోతి**



మఠంపల్లి మండలం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం,మట్టపల్లి మహాక్షేత్రములో శుక్రవారము ఉదయం 10-00 గంటలకు హుండీ లెక్కింపు కార్యక్రమము జరిగినది.ఇట్టి హుండీ లెక్కింపునకు దేవాదాయశాఖ నుండి పర్యవేక్షణ నిమిత్తం కె.భాస్కర్,సహాయ కమీషనర్ మరియు దేవస్థాన అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు,విజయ్ కుమార్ కార్యనిర్వహణాధికారి సిరికొండ నవీన్ వారల సమక్షములో హుండీ లెంక్కింపు జరిగినది. 22.11.2024 నుండి 13.02.2025 వరకు ప్రధాన దేవాలయ హుండీలు రూ.12,72,342/-లు,అన్నదానము రూ.36,460/- మొత్తం కలిపి రూ.13,08,802/-లు వచ్చినవి.ఇట్టి హుండీలో శ్రీ సాయి సేవా సంఘం వారు 60 మంది మరియు దేవస్థాన అర్చకులు,సిబ్బంది,భక్తులు లెక్కించారు.

# కాంట్రాక్టర్ల సొంత పనులకు గ్రామ పంచాయతీ ట్రాక్టర్ వాడకం



### కార్యదర్శి హుకుంతో ప్రైవేట్ కాంట్రాక్టర్ల పనుల్లో పంచాయతీ కార్మికులు

**మోతె ఫిబ్రవరి 14( ప్రజా జ్యోతి):**
గ్రామలలో హరితహారం, పల్లె ప్రకృతి వనం లాంటి మొక్కలకు ట్యాంకర్ ద్వారా నీరు సరఫరా చేసేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన, ట్రాక్టర్లు నేడు ప్రైవేట్ పనులలో బిజీగా ఉన్నాయి. గ్రామ పంచాయతీ నిధులతో కొన్న ట్రాక్టరే కదా అని కొందరు తమ సొంత ట్రాక్టర్‌లా భావిస్తున్నట్లుంది. తాము ఏమి చేసినా నడుస్తుంది అని కొందరు భావిస్తున్నారు . మోతె మండల పరిధిలోని రావిపడ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తు.. ప్రభుత్వ వనరులను ఉపయోగించి సొమ్ము చేసుకునే ప్రయత్నం, కొంత బంధు ప్రీతి చూపిస్తున్న సంఘటన సూర్యాపేట జిల్లా మోతె మండలం రావిపహడ్ గ్రామంలోచోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.గ్రామ పంచాయతీకి చెందిన ట్రాక్టర్ ను ప్రైవేట్ వ్యక్తులు చేస్తున్న సి సి రోడ్డు కాంట్రాక్టు పనులకు ఉపయోగిస్తున్నారు.. మొక్కల సంరక్షణకు వాడవలసిన గ్రామ పంచాయతీ ట్యాంకర్ ను ప్రైవేట్ పనులకు వాడడం కార్యదర్శి వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదా! అని గ్రామంలో జరుగుతున్న చర్చ. నీరు పోస్తూ పచ్చదనాన్ని పెంపొందించాల్సింది పోయి.ప్రకృతి వనాలను ఎండబెడుతూ ఎండిపోతున్న మొక్కలకు నీళ్లు పోయకుండా అందుకు భిన్నంగా ప్రైవేటు కాంట్రాక్టు పనులకు వాడుకోవడమేంటని కొందరు  చర్చించుకుంటున్నారు..దీనికి స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి  సహకరించడమే కొసమెరుపు. ప్రభుత్వ యంత్రాలను స్వంత పనులకు అదే విధంగా ప్రైవేట్ పనులకు వాడుకొని సొమ్ము చేసుకుంటున్న పంచాయతీ కార్యదర్శి పై  చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు..



**ఎంపిడిఓ వివరణ**
ఇదే విషయంపై మోతె ఎంపిడిఓ వివరణ కోరగా గ్రామ పంచాయతీ ట్రాక్టర్లను ,కార్మికులను ప్రవైట్ పనులకు వాడొద్దని గతంలోని కార్యదర్శులకు చెప్పినము.రావిపడ్ సంఘటనపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటాము...

# అక్కంపల్లి రిజర్వాయర్‌లో కోళ్ల కళేబరాలు



- బర్డ్ ఫ్లూతో మృతి చెందిన కోళ్లుగా అనుమానం - ఈ రిజర్వాయర్ ద్వారా జంట నగరాలకు తాగునీరు
- భయాందోళనలో ప్రజలు - రిజర్వాయర్ ను పరిశీలించిన ఆర్డీఓ రమణారెడ్డి
- కలెక్టర్ ఇలా త్రిపాఠి సీరియస్- విచారణకు ఆదేశం
- నిందితుడు  పడమటి తండాకు చెందిన రాయమల్లు గా గుర్తింపు - రిమాండ్ కు  తరలించిన పోలీసులు

**నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**
నల్లగొండ జిల్లా పీఏ పల్లిమండలంలోని అక్కంపల్లి రిజర్వాయర్ లో శుక్రవారం మృతి చెందిన వందలాది కోళ్లు కనిపించడం తీవ్ర సంచలనం సృష్టించింది. శుక్రవారం ఉదయం చేపల వేటకు వెళ్లిన వారు  నీటిలో కోళ్ల కళేబరాలను గుర్తించి విషయాన్ని అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. ఏకేబీఆర్ రిజర్వాయర్ నుంచే నల్లగొండ జిల్లాలోని వందలాది గ్రామాలకు, హైదరాబాద్ జంట నగరాలకు నిత్యం తాగునీరు సరఫరా అవుతుంది. రిజర్వాయర్లో కోళ్ల కళేబరాలు ఉన్నాయని మీడియాలో విస్తృతంగా ప్రచారం కావడంతో ఆ నీటిని తాగిన వేలాది మంది ప్రజలు తమకేమైనా అవుతుందేమో నని ఆందోళన చెందుతున్నారు. ఏకెబిఆర్ రిజర్వాయర్ లో మృతి చెందిన కోళ్లను వేసిన ఘటనను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సీరియస్ గా పరిగణించారు. ఈ ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులన

మిగతా 6లో...

# క్షయ రహిత తెలంగాణే లక్ష్యంగా( నిక్ష్ య శివర్)నిర్ధారణ శిబిరం




**మునగాల ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):**
ప్రతి ఒక్కరి పై దృష్టి క్షయ రహిత తెలంగాణ లక్ష్యంగా అనే నినాదంతో రేపాల మండల పరిధిలోని తాడువాయి గ్రామంలో నిర్వహించిన నీక్షయ శివిర్ శిబిరాన్ని లిమండల వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ సందర్శించి మాట్లాడారు. టీబీ లక్షణాలు ఎడతెరపి లేని దగ్గు,జ్వరం,ఆయాసం, ఆకలి మందగించటం, బరువు కోల్పోవడం, వీటిలో ఒకటి, రెండు లక్షణాలు ఉన్నట్టయితే టిబి కేసులుగా అనుమానించి పరీక్షలో చేయించుకోవాలని ఒక వేళ నిర్ధారణ అయితే మందులు వాడి పూర్తిగా నిర్మిలించ వచ్చునని తెలిపారు. నిర్లక్ష్యం చేస్తే సంవత్సరంలో 15 నుండి 20 మందికి టిబి వ్యాధి అంటుకునే అవకాశం ఉన్నందున,ఈ వ్యాధి ఎక్కువగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి,60 సంవత్సరాల పైబడిన వారు, స్ట్రీట్ వెండర్స్, గతంలో టిబి మందులు వాడిన వారు, ఫ్యాక్టరీలో పనిచేవారిని గుర్తించి పరీక్షలు నిర్వహించాలని ఆరోగ్య సిబ్బందినీ సూచించారు.ఈ వంద రోజుల నిక్షయ శివర్ కార్యక్రమం భాగంగా జరుగుతుందని ప్రారంభ దశలో గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా మందులు ఆరు నెలలు పాటు మందులు వాడితే టిబి జబ్బు పూర్తిగా నయం అవుతుంది కావున సకాలంలో ప్రతి ఒక్కరు పరీక్షలు నిర్వహించుకోవాలని ప్రజలను కోరారు. 44 మంది వద్ద నుండి తెమడ శాంపిల్స్ తీసుకోవడం జరిగింది 44 మందికి ఎక్స్ రే పరీక్షలు నిర్వహించారు,.ఈ కార్యక్రమంలో ఆరోగ్యవిస్తరణ అధికారి బి భాస్కర్ రాజు,ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ వైష్ణవి, ఎస్ టి ఎస్ సుభాషిని , ఎస్ ఎల్ టి ఎస్ సైదులు ల్యాబ్ టెక్నీషియన్ ఫణిందర్, టిబినోడల్ పర్సన్ రామకృష్ణ,ఎన్ సి డి నోడల్ పర్సన్ లింగయ్య ఏఎన్ఎంలు సుచరిత, పావని, లలిత , మయూరి కలమ్మ ఆశ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హెలికాప్టర్,డ్రోన్లతో పట్టణ సరిహద్దులు గుర్తింపు

**-' నక్ష ' పైలెట్ ప్రాజెక్టుగా మిర్యాలగూడ**

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 14,(ప్రజాజ్యోతి):**
పక్కాగా పట్టణ సరిహద్దులు గుర్తించేందుకు శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలో హెలికాప్టర్, డ్రోన్లతో ఏరియల్ సర్వే నిర్వహించారు. 'నక్ష ' పైలెట్ ప్రాజెక్టుగా మిర్యాలగూడ ఎంపిక కావడంతో ఆర్ వి కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏరియల్ సర్వే నిర్వహించాయి.ఈ సర్వే లో లైడార్,ఫోటో గ్రామెటి సాంకేతిక పరిజ్ఞానంతో మున్సిపాలిటీ చెందిన లక్ష్యాలను, సరిహద్దులను ఫోటోలు తీసి గుర్తించారు. ప్రధానంగా మున్సిపాలిటీకి సరిహద్దులైన నందిపాడు, హైదరాపురం, వెంకటాద్రిపాలెం తో పాటు పట్టణంలోని డీజీపీఎస్ పాయింట్లు ఏరియల్ సర్వే ద్వారా గుర్తించి హద్దులు ఏర్పాటు చేశారు. మొదటి విడతలు శుక్ర,శనివారాలలో ఏరియల్ సర్వే నిర్వహించి, గుర్తించిన అంశాలన్నిటిని ఫోటోలు తీసి వాటిని కోర్స్ స్టేషన్, రోవర్ల సహాయంతో వచ్చిన ఫలితాలు,ఫీల్డ్ సర్వే కొలతలతో పోల్చి చూసి పక్కాగా నిర్దేశించిన ప్రాంతాలలో హద్దులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పట్టణానికి



చెందిన స్థలాలు ఇల్లు నిర్మాణాలకు సంబంధించిన పక్కా కొలతలు రేఖాంశాలు, కోఆర్డినేటర్లతో రూపొందిన మ్యాపులను సర్వే ఆఫ్ ఇండియా రికార్డులలో నమోదు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ ఫరీదా, జిల్లా ఏడి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఎండి యూసుఫ్, టౌన్ ప్లానింగ్ అధికారి సోమయ్య, టి పి ఎస్ అంజయ్య, ఆర్.వి కన్సల్టెంట్ మల్లారెడ్డి, సర్వేయర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో రోడ్డుపను పూర్తి చేయాలని రాస్తారోకో, ధర్నా కార్యక్రమం




**నార్కట్ పల్లి ఫిబ్రవరి 14( ప్రజా జ్యోతి ):**
గత ప్రభుత్వ హయంలో ప్రారంభమైన పనులు అసంపూర్తిగా నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు, ఆరోగ్యపరమైన సమస్యలతో ఆవేదనతో దుమ్ము ధూళితో ఇబ్బంది పడుతున్నారని, తెరాస జిల్లా నాయకులు చిరుమర్తి యాదయ్య తెలిపారు. అదేవిధంగా సిపిఐ నాయకులు వెంపటి శీను మాట్లాడుతూ రోడ్డు సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చింత లక్ష్మణ్, మేద బోయిన శ్రీనివాస్ యాదవ్, చింతపల్లి బయన్న, దుబ్బాక శ్రీధర్, మల్లెబోయిన సైదులు, బి ఆర్ ఎస్ నాయకులు దోసపాటి విష్ణు, పుల్లెంల వెంకట్, సిపిఎం నాయకులు ఆమనగంటి ఐలయ్య, కొప్పు శ్రవణ్, మిరియాల రాములు, పాల్వాయి భాస్కర్ రావు, మునుకుంట్ల గణేష్, నడింపల్లి శ్రవణ్, లింగాల యాదయ్య, చెన్నారపు సత్తయ్య, బొబ్బలి మల్లేష్, అల్లే పరమేష్, కంభంపాటి రాములు, వడ్డేపల్లి నాగరాజు, మంద రవి పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ భూమి పూజ

**నాంపల్లి,ఫిబ్రవరి,14(ప్రజాజ్యోతి):**
మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో స్థానిక పెద్ద మనుషుల ఆధ్వర్యంలో శుక్రవారం సీతా రామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి, శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువ నాయకులు,స్థానిక ప్రజలు పాల్గొని మాట్లాడారు. ఎలాంటి ఇబ్బందులు కలవకుండా స్వామివారి దేవాలయం నిర్మాణ పనులు కొనసాగాలని అందుకు స్థానికులు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

## పల్లకి సేవలో పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి

**నార్కట్ పల్లి, ఫిబ్రవరి14 (ప్రజాజ్యోతి):**



మండల పరిధిలోని గోపలాయపల్లి శ్రీవారిజాల వేణుగోపాల స్వామి క్షేత్రాన్ని చిట్యాల పట్టణానికి చెందిన సీనియర్ సివిల్ జడ్జి. రంగారెడ్డి జిల్లా న్యాయ సేవ అధికారి పొన్న శ్రీదేవి కేమ రామకృష్ణ దంపతు కలిసి శుక్రవారం నాడు సందర్శించారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి భక్తులు అర్చకులతో జడ్జి దంపతులు పల్లకి సేవలో పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ మేనేజర్ అంబటి నాగిరెడ్డి. చిట్యాల కనకదుర్గమ్మ దేవాలయం కమిటీ డైరెక్టర్ గంజి వెంకటేశం. ఏళ్ల వెంకన్న. పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. మంత్రోచ్ఛారణ మధ్య వేద పండితులు ఆశీర్వచనం అందించారు. జడ్జి రాక సందర్భంగా గుట్టపై నార్కట్ పల్లి ఎస్ఐ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో అర్చకులు. దేవాలయ సిబ్బంది.భక్తులు. అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమర జవాన్లకు ఘనంగా నివాళులు

**జన వేదిక ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ**



**మునగాల ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):**
2019 ఫిబ్రవరి 14న జమ్మూ కాశ్మీర్ లోని పుల్వామా ప్రాంతంలో సిఆర్పిఎఫ్ జవాన్లపై ఉగ్ర వాదులు 400 కేజీల ఆర్డీఎక్స్ తో డాడీ కి పాల్పడడంతో ఆ ఘటనలో 40 మంది జవానులు మరణించడంతో వారి ఆత్మకు శాంతి కలగాలని నివాళులర్పిస్తూ జన వేదిక కన్వీనర్ సిహెచ్ సీతారాం ఆధ్వర్యంలో యువత 100 అడుగుల జాతీయ పతాకాన్ని చేతబట్టి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీతారాం మాట్లాడుతూ దేశ రక్షణలో అమరులైన సైనికుల త్యాగం మరువలేనిదని వారి సేవలు వెలకట్టలేనివని ఆయన అన్నారు. అమరులైన వీర జవాన్ల సేవలను ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ శర్మ, గడ్డం వినోద్ ,రాయల కృష్ణ, గణేష్, చింతకాయల వెంకటేష్, అమరోజు సాయి, చింతకాయల ఎల్లయ్య, తన్నీరు వేణు, , కిరణ్, మరియు పోలీసులు,యువత పాల్గొన్నారు



# పెద్ద గట్టు జాతర నిర్వహణకు అంతా సిద్ధం

**ఫిబ్రవరి 16 నుండి 20 వరకు పెద్దగట్టు జాతర**

**భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక సదుపాయాలు**

**సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**అంగరంగ వైభవంగా జాతరను నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి):** తెలంగాణ లో రెండవ అతి పెద్ద జాతరగా ప్రసిద్ధిగాంచిన దురాజ్ పల్లి పెద్దగట్టు లింగామంతుల స్వామి జాతర ఫిబ్రవరి 16 నుండి 20 వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్టు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తెలిపారు.శుక్రవారం పెద్దగట్టుపై జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబుతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెజస్ మాట్లాడుతూ గతంలో కంటే భక్తులు అధికంగా జాతరకు వచ్చే అవకాశం ఉన్నందున అందుకనుగుణంగా ఏర్పాట్లను చేశామన్నారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహించేందుకు రెండువేల మంది సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు.అలాగే ప్రత్యేకంగా వందమందితో షీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.జాతర పరిసర ప్రాంతాలలో మొత్తం 60 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా వివరించారు.దేవాదాయశాఖ ద్వారా శానిటేషన్ సిబ్బంది ని నియమించడం జరిగిందని షిఫ్టుకు 30 మంది చొప్పున మూడు షిఫ్టుల్లో 90 మంది పారిశుధ్య సిబ్బంది ఐదు రోజులపాటు పనిచేస్తారని తెలిపారు.మరో 37 మంది అధికారులు పర్యవేక్షిస్తారు అన్నారు.జాతరలో ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా 110 మంది విద్యుత్ అధికారులు,సిబ్బందితో 9 లొకేషన్ ను ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు.మిషన్ భగీరథ ప్రధాన పైప్ ద్వారా భక్తులకు త్రాగు నీరు అందింస్తామని,ఇందులో భాగంగా గుట్ట కింది భాగంలో 20వేల లీటర్ల,గుట్టపై ప్రత్యేక ట్యాంకు ఏర్పాటు చేసి నీటిని అందిస్తామన్నారు.భక్తుల సౌకర్యార్థం గుట్ట పరిసర ప్రాంతాలలో 25 చోట్ల నల్లాలను,12 చోట్ల టబ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో 8 చోట్ల ప్రధమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో 24 మంది డాక్టర్లతో పాటు 190 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తారని,మూడు అంబులెన్సును అందుబాటులో ఉంచామని తెలిపారు.భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర రవాణా శాఖ ఆధ్వర్యంలో 60 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని,200 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తారని తెలిపారు.గుట్ట వద్ద మూడు అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచామని తెలిపారు.ఐదు రోజులపాటు ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు.గుట్ట పరిసర ప్రాంతాల్లో ఫుడ్ కమిటీలు పర్యవేక్షిస్తాయని కలుషిత ఆహార పదార్థాల నియంత్రించేందుకు కృషి చేస్తామన్నారు.పరిసరాలు అపరిశుభ్రంగా ఉండకుండా నిరంతరం పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.సిబ్బందికి కేటాయించిన షిఫ్ట్ ల ప్రకారం విధులకు హాజరు కావాలని 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండాలని తెలిపారు.జాతరలో విధులు నిర్వహిస్తున్న అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలని సూచించారు.జాతరలో ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే సూర్యాపేట ఆర్డిఓ,జాతర నోడల్ అధికారి వేణుమాధవ్ కు సమాచారం అందించాలని తెలిపారు.సమావేశ అనంతరం అధికారులతో కలిసి జాతర ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పెద్దగట్టు చైర్మన్ పోలబోయిన నరసయ్య యాదవ్,సిపిఓ ఎల్ కిషన్,జిల్లా వైద్యాధికారి కోటాచలం,సూర్యాపేట డిఎస్పి రవి,సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,తాసిల్దార్లు శ్యాంసుందర్ రెడ్డి,కృష్ణయ్య,దేవాలయ ఈవో కుశలవయ్య,ఇంట్రా ఈఈ శ్రీనివాసరావు,గ్రిడ్ఈ ఈ కర్ణాకర్ రెడ్డి,విద్యుత్ శాఖ అధికారి పాలరాజ్,ఎడిఈ రాములు నాయక్,జిల్లా అగ్నిమాపక అధికారి యజ్ఞ నారాయణ,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలి

**- పాత ఇండ్లకు ఎలాంటి నిధులు ఇవ్వము - కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ, (ప్రజాజ్యోతి) ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా గత నెల 26న పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన గ్రామాలలో ఇళ్ల నిర్మాణాన్ ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అవగాహన నిమిత్తం శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయావరణంలోని ఉదయాదిత్య భవన్లో సంబంధిత గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మేస్త్రీలకు సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.ముఖ్యంగా గత నెల 26 న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించిన గ్రామాలలో ఇండ్ల నిర్మాణానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆమె అవగాహన కల్పించారు. ఇంటి నిర్మాణానికి తీసుకోవాల్సిన విస్తీర్ణం, చెల్లింపులు, వాడవలసిన సాంకేతిక అంశాలపై తెలియజేశారు. కొత్తగా నిర్మించిన ఇండ్లకు మాత్రమే ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెల్లింపులు చేయడం జరుగుతుందని, పాత ఇండ్లకు ఎలాంటి నిధులు ఇవ్వడం జరగదని అంతేకాక ఉన్న ఇంటికి కొనసాగింపుగా ఇల్లు నిర్మించినా బిల్లులు ఇవ్వడం జరగదని స్పష్టం చేశారు. వివిధ దశలలో చెల్లింపుల విధానాన్ని, అయా ఇంటి నిర్మాణంలో వాడాల్సిన సామాగ్రి,ఇతర సాంకేతిక సమస్యలు తదితర అంశాలపై వివరించారు.గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రాజకుమార్, ఆర్డిఓ, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## మామిడి నారాయణరెడ్డి మృతికి మంత్రి కోమటిరెడ్డి నివాళి



**నల్గొండ, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి)** నల్లగొండ పట్టణంలోని 47వ వార్డు బోయవాడలో ఇరిగేషన్ శాఖ రిటైర్డ్ ఏఈ మామిడి నారాయణరెడ్డి మృతి చెందగా శుక్రవారం ఆయన పార్థివ దేహానికి రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంత్రి వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్గొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

## ప్రమాణ స్వీకారానికి తరలి వెల్లిన యూత్ కాంగ్రెస్ నాయకులు

**హాలియా,ఫిబ్రవరి14(ప్రజా జ్యోతి)**



యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపికైన జక్కిడి శివ చరణ్ రెడ్డి శుక్రవారం హైదరాబాదులో పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమం చేపట్టారు.ఇట్టి కార్యక్రమానికి నాగార్జునసాగర్ నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయకులు గాంధీభవన్ కు తరలి వెల్లారు.ఈ సందర్భంగా ప్రమాణస్వీకారం చేసిన శివచరణ్ రెడ్డి ని అభినందించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు నకిరేకంటి సైదులు మాదిగ,కమతం జగదీశ్వర్ రెడ్డి,గుర్రం అమరేందర్ రెడ్డి,హరి నాయక్,అయిత గోని మధు,అలుగుబెల్లి సందీప్ రెడ్డి,వేణు గౌడ్,బొమ్ము సాయి, రేపాకుల సాయికుమార్, షర్ఫుద్దీన్,గణేష్ నాయక్, కరుణాకర్ తదితరులు ఉన్నారు.

## అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో రోడ్డుపను పూర్తి చేయాలని రాస్తారోకో, ధర్నా కార్యక్రమం




**నార్కట్ పల్లి ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి):** గత ప్రభుత్వ హయంలో ప్రారంభమైన పనులు అసంపూర్తిగా నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు, ఆరోగ్యపరమైన సమస్యలతో ఆవేదనతో దుమ్ము ధూళితో ఇబ్బంది పడుతున్నారని, తెరాస జిల్లా నాయకులు చిరుమర్తి యాదయ్య తెలిపారు. అదేవిధంగా సిపిఐ నాయకులు వెంపటి శీను మాట్లాడుతూ రోడ్డు సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చింత లక్ష్మణ్, మేడ బోయిన శ్రీనివాస్ యాదవ్, చింతపల్లి బయన్న, దుబ్బాక శ్రీధర్, మల్లెబోయిన సైదులు, బి ఆర్ ఎస్ నాయకులు దోసపాటి విష్ణు, పుల్లెంల వెంకట్, సిపిఎం నాయకులు ఆమనగంటి ఐలయ్య, కొప్పు శ్రవణ్, మిరియాల రాములు, పాల్వాయి భాస్కర్ రావు, మునుకుంట్ల గణేష్, నడింపల్లి శ్రవణ్, లింగాల యాదయ్య, చెన్నారపు సత్తయ్య, బొబ్బలి మల్లేష్, అల్లే పరమేష్, కంభంపాటి రాములు, వడ్డేపల్లి నాగరాజు, మంద రవి పాల్గొన్నారు.

## జడ్జి పై చెప్పు విసరటం నిరసిస్తూ... విధులు బహిష్కరించిన న్యాయవాదులు



**మిర్యాలగూడ,ఫిబ్రవరి 14, (ప్రజాజ్యోతి) :** రంగారెడ్డి కోర్టులో ముద్దాయి జడ్జిపై చెప్పు విసిరిన సంఘటన నిరసిస్తూ తెలంగాణ అడ్వకేట్ అసోసియేషన్ పిలుపు మేరకు శుక్రవారం మిర్యాలగూడ న్యాయవాదులు విధులు బహిష్కరిస్తూ నిరసన తెలిపారు. కోర్టు సముదాయం లోని 5 కోర్టుల విధులు బహిష్కరించారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా నేరస్తుల్ని కఠినంగా శిక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.రామకృష్ణరెడ్డి, ఉపాధ్యక్షుడు ఎండి.ఇబ్రహీం, కార్యదర్శి ఎస్.వేలాద్రి, పవన్ కుమార్, లింగంపల్లి శ్రీనివాస్, వేణుగోపాల్,పరమేష్, కె.శ్రీనివాస్రెడ్డి, పెంటారెడ్డి, రాజ్ కుమార్, మస్తాన్, మంద సైదులు, ఆర్.భాస్కర్, బి.మోహన్, ఎల్లయ్య, అశోక్, మల్లేష్ యాదవ్, విడి ప్రసాద్, పుల్లారెడ్డి, పి.శ్రీరాములు, కొంక వెంకన్న తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# రెసిడెన్షియల్ పాఠశాలలో అవసరమైన సౌకర్యాలను కల్పిస్తాం

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి - రెసిడెన్సీయల్ పాఠశాల ఆకస్మిఖంగా తనిఖీ**

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**
నకిరేకల్ లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో అవసరమైన సౌకర్యాలను కల్పిస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శుక్రవారం ఆమె నకిరేకల్ లో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్సీయల్ పాఠశాలను ఆకస్మిఖంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి విద్య ,భోజనం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శోభారాణి, ఉపాధ్యాయులు తమ పాఠశాలలో డ్రైనేజీ సమస్య ఉందని, అంతేకాక విద్యార్థినిలు బట్టలు ఉతుక్కునేందుకు వాష్ ఏరియా కావాలని, అలాగే రెండు అదనపు తరగతీ గదులు,లైబ్రరీ మంజూరు చేయాలని విన్నవించగా, ఇందుకు జిల్లా కలెక్టర్ స్పందిస్తూ డ్రైనేజీ సమస్యను, వాష్ ఏరియా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని నకిరేకల్ మున్సిపల్



కమిషనర్ ను ఆదేశించారు. లైబ్రరీ అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని 3 నెలల్లో చేపడతామని తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీవో వై.అశోక్ రెడ్డి,గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్, తదితరులు ఉన్నారు.

## పరిసరాలతో పాటు వంట గది, ఇతర గదులను శుభ్రంగా ఉంచుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**
విద్యార్థినిలు అనారోగ్యం పాలు కాకుండా కేజీబీవీ ల పరిసరాలతో పాటు వంట గది, ఇతర గదులను శుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా శాలిగౌరారం కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మిఖంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె వంటగదిని, డ్రైనేజీ ప్రాంతాన్ని పరిశీలించగా అవి రెండు అపరిశుభ్రంగా ఉండుట పై అసహనం వ్యక్తం చేస్తూ ఎప్పటికప్పుడు వంటగదిని, మురుగునీరు ప్రవహించే ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థినీలతో ముఖాముఖి మాట్లాడి వారికి అందిస్తున్న భోజనం, విద్య తదితర విషయాలపై అడిగి తెలుసుకున్నారు.కేజీబీవీ పాఠశాలలో కోతుల బెడద ఉందని ,తమకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని విద్యార్థినిలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా తక్షణమే తన నిధుల ద్వారా సోలార్ పెన్సింగ్ ఏర్పాటు చేయిస్తానని జిల్లా కలెక్టర్ తెలిపారు . అనంతరం జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలో ఉన్న శాలిగౌరారం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రం సేవల పట్ల జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్, తదితరులు ఉన్నారు.

# గుంజలూరు గ్రామాన్ని ఆకస్మిక తనిఖీ

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**చివ్వెంల ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి):**
శుక్రవారం గుంజలూరు గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అజొల్ల పెంపకం కొరకు రైతులు వారి కొట్టాలలో పెంచారు దానిలో బాగంగా పెదపొలు జయమ్మ భర్త విష్ణుమూర్తి అజొల్ల పెంపకం చేసిన అజోల్లా పాండ్ ను కలెక్టర్ పరీశిలించారు.అజోల్ల పెంపకం పశువులకు మేతకు,దాణగా ఉపయోగించడం ద్వార పశువులలో పాల ఉత్పత్తి పెరగటానికి దోహదపడుతుంది ఈ అజోల్లా పెంపకం ద్వారా పశువులకు చాల రకాల ఉపయోగాలు ఉన్నాయి, ఇట్టి అజోల్లా పెంపకం 7 రోజులలో ఒక్క నీటి తొట్టిలో 2.5 కిలోల దాన తయారు కావడం దీనికి సంబందించిన దాణా నీటి తొట్టులలో పెరుగుతుంది మూడు నీటి తొట్టులలో వారానికి 7.5 కిలోల అజోల్లా దాణా తయారవడం జరుగుతుంది ఇదే కాకుండా వారికి ఉన్న పశువులకు ఎండా,వానలకు తడవకుండా పశువుల కొట్టం నిర్మాణం కూడ చేపట్టడం జరిగింది.ఇట్టి నిర్మాణాన్ని కలెక్టర్ పరిశీలించి అట్టి రైతుతో మాట్లాడి వారికి కలిగే ప్రయోజనం గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది అలాగే గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులు కలెక్టర్ ని కలిసి పాఠశాలలో వసతుల గురించి అడగటంతో అట్టి విద్యార్థులతో మాట్లాడి వారి చదువు ప్రోగ్రెస్ గురించి అడిగి వారికి కొన్ని నోట్ బుక్స్ కూడ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీఈఓ డి ఆర్ డి ఓ,వివి అప్పారావు,డిపిఓ నారాయణ రెడ్డి,ఎంపిడిఓ సంతోష్ కుమార్,ఎం పి ఓ దయాకర్,ఏ పీ ఓ నాగయ్య, ఈ సి జ్యోతి,టెక్నికల్ అసిస్టెంట్ విజయ్ కుమార్,పంచాయితి కార్యదర్శి శ్రావణి,ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# దురాజ్ పల్లి పెద్దగట్టు జాతరకు 60 ప్రత్యేక బస్సులు

**టీజీఎస్ ఆర్టిసి నల్లగొండ ఆర్ఎం జాన్ రెడ్డి**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి):**



తెలంగాణ రాష్ట్రంలో రెండేండ్లకు ఒకసారి జరిగే రెండవ అతిపెద్ద జాతరైన దురాజ్ పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి వారి జాతరకు భక్తుల సౌకర్యార్థం సూర్యాపేట డిపో నుండి 60 ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు టీజీఎస్ఆర్టీసీ నల్లగొండ రీజినల్ మేనేజర్ కె.జానిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.దురాజ్ పల్లి పెద్దగట్టు జాతర ఫిబ్రవరి 16న తెల్లవారుజామున ప్రారంభమై ఫిబ్రవరి 20 వరకు జాతర కొనసాగనుందని తెలిపారు.లింగమంతుల స్వామి వారి జాతరకు వివిధ రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు వస్తారని తెలిపారు. భక్తులు,ప్రయాణికుల సౌకర్యార్థం ఈ జాతరకు సూర్యాపేట డిపో నుండి 60 ప్రత్యేక బస్ సర్వీసులు ఏర్పాటు చేశామన్నారు.సూర్యాపేట నుండి పెద్దగట్టు జాతరకు బస్సు టికెట్ ధర పెద్దలకు రూ.40,పిల్లలకు రూ.20 అని తెలిపారు.జాతరకు టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి భక్తులను సురక్షిత ప్రాంతాలకు చేర్చడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని అన్నారు.ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితం,సుఖవంతమని అన్నారు.

## న్యాయమూర్తి పై దాడి హేయమైన చర్య

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):**



న్యాయవస్థలో భాగమైన న్యాయవాదులతో పాటు న్యాయమూర్తులపై కూడా దాడి జరగటం దారుణమని, న్యాయమూర్తులపై దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలని కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ ఆర్ కె మూర్తి అన్నారు. రంగారెడ్డి జిల్లా కోర్టులో గురువారం న్యాయమూర్తి పై నిందితుడి దాడిని నిరసిస్తూ శుక్రవారం కోదాడ పట్టణంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గౌరవప్రదమైన న్యాయవ్యవస్థలో గతంలో న్యాయవాదులపై దాడులు జరుగుతున్నాయని, ఇప్పుడు న్యాయమూర్తులపై దాడులు జరగటం విచారకరమన్నారు. న్యాయవాదులపై న్యాయమూర్తి పై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తీసుకువచ్చి వాటిని అమలు చేయాలన్నారు. దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, కార్యవర్గం కోడూరు వెంకటేశ్వరరావు, హేమలత, ధనలక్ష్మి, దొడ్డా శ్రీధర్, సీనియర్ న్యాయవాదులు సాధు శరత్ బాబు, ఎం వి ఎస్ శాస్త్రి, ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## సర్వే ఆధారంగా జాబితాలు సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ, ప్రజా జ్యోతి ప్రతినిధి:**



ఇందిరమ్మ ఇండ్ల సర్వే ఆధారంగా అన్ని గ్రామాలలో అర్హత ఉన్న లబ్ధిదారుల జాబితాలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎంపిడిఓ లను ఆదేశించారు. శుక్రవారం ఆమె ఉదయాదీత్య భవన్ లో ఎంపీడీవోలతో నమూనా ఇందిరమ్మ గృహాల నిర్మాణం, గ్రామాల వారీగా అర్హులైన లబ్ధిదారుల జాబితా తయారు తదిత అంశాలపై సమీక్షించారు.ఈనెల 20 నాటికి అన్ని గ్రామాలకు సంబంధించి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని ఆమె చెప్పారు. అలాగే ముఖ్యమైన పట్టణాలు, మండల కేంద్రాలలో ఇందిరమ్మ ఇండ్లపై ప్రజలకు అవగాహన కల్పించేందుకుగాను నమూనా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు.గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జెడ్పి సర్వే ఆధారంగా అన్ని గ్రామాలలో అర్హత ఉన్న లబ్ధిదారుల జాబితాలు సిద్ధం చేయాలని ఎంపిడిఓ లను ఆదేశించారు. ప్రేమ్ కరణ్ రెడ్డి, డిపిఓ వెంకయ్య, డిప్యూటీ సీఈవో శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

# పేదల జేబులు కొట్టి... పెద్దలకు లబ్ధి
# రాజకీయ ప్రయోజనాలకు పెద్దపీట వేసిన కేంద్ర బడ్జెట్

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి**

**హుజూర్ నగర్ ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి)**



కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదల జేబులు కొట్టి పెద్దలకు లబ్ధి చేకూరుస్తూ రాజకీయ ప్రయోజనాలకు పెద్దపీట వేసిన విధంగా ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణం లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వారి స్వలాభాల కోసం, పార్టీ ప్రయోజనాల కోసం మాత్రమే పాలన సాగిస్తూ ప్రజల మధ్య వర్గ విభేదాలు సృష్టిస్తూ మత విద్వేషాలు రెచ్చగొడుతూ ముందుకు వెళ్తున్నారని అన్నారు. బీహార్, ఢిల్లీ వంటి రాష్ట్రాలకు అధిక నిధులు కేటాయించి వారి రాజకీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు ఈ బడ్జెట్ ద్వారా ప్రయత్నించారన్నారు. బడ్జెట్ లో ఎంతో ముఖ్యమైన వ్యవసాయ రంగానికి గతం కంటే నిధుల కేటాయింపు తగ్గించి సదరు రంగాన్ని నిర్లక్ష్యం చేశారన్నారు. పేదల కడుపు నింపేందుకు ఉపయోగపడే జాతీయ ఉపాధి హామీ పథకానికి సైతం నిధుల కేటాయింపులు తగ్గించారని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక రోజులుగా పేదలు జాబ్ కార్డులు కావాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా బడ్జెట్ రూపొందించడం దారుణం అన్నారు. కార్మిక రంగాన్ని కూడా నిర్లక్ష్యం చేస్తూ అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న 24 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లు గా విభజించి 12 గంటల పని విధానాన్ని అమలు చేస్తున్నారని అన్నారు . 77 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఇంకా 80 కోట్ల మంది ప్రజలు ఐదు కేజీల ప్రభుత్వ బియ్యం అందుకుంటున్నారని లెక్కలు చెప్పడం సిగ్గుచేటన్నారు .దేశ ప్రజలు ఎవరికి వారుగా స్వతంత్రంగా జీవనం సాగించేందుకు కావలసిన వనరులను ఏర్పాటు చేయాల్సిన పాలకులు సంక్షేమ పథకాలను ఎరగావేస్తూ సోమరిపోతులుగా తయారు చేయడం దారుణం అన్నారు. మణిపూర్ రాష్ట్రంలో మంట పెట్టి నేటి వరకు ఒక్కసారి కూడా ప్రధానమంత్రి సదరు రాష్ట్రాన్ని పర్యటించకుండా వారి ప్రయోజనం కోసం రాష్ట్రపతి పాలన విధించారని విమర్శించారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు, ఏబిసిడి వర్గీకరణ విషయంలో కేవలం శాసన సభలో చర్చ మాత్రమే జరపకుండా అఖిలపక్షాన్ని పిలిచి సమావేశం నిర్వహించాలని కోరారు. శాసనసభలో అన్ని పార్టీలు , వివిధ సామాజిక వర్గాలకు తమ అభిప్రాయాన్ని తెలిపే అవకాశం ఉండదన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. సాధ్యమైనంత త్వరలో ఇట్టి విషయాలను పరిష్కరించి స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పి. హుస్సేన్, వట్టెపు సైదులు ,నాయకులు జక్కుల వెంకటేశ్వర్లు, మురళి, వెంకటనారాయణ ,వెంకన్న, వీరమల్లు, శంబయ్య, సైదా, మీరా, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన గ్రామ శాఖ అధ్యక్షుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గాదరి

**తుంగతుర్తి, ఫిబ్రవరి 14, (ప్రజా జ్యోతి)బీః**



ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మండల పరిధిలోని వెలుగు పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లెపాక రాములు ను శుక్రవారం తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ పరామర్శించారు. ఆసుపత్రికి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ప్రమాదం జరిగిన తీరు, ప్రస్తుత ఆరోగ్య స్థితిగతులపై అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు. అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం రూ.20000 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, మాజీ వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, నాగారం, నూతనకల్ మండల అధ్యక్షులు, కల్లెట్లపల్లి ఉప్పలయ్య,మున్న మల్లయ్య యాదవ్, గుడిపాటి వీరయ్య, షేక్ యాకోబు, గోపగాని వెంకన్న తదితరులు ఉన్నారు.

# మహా చండీయాగం లో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్ దంపతులు

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 14,( ప్రజాజ్యోతి):**



మిర్యాలగూడ పట్టణంలోని ఎం.వి.ఆర్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు,మిల్లర్ గుడిపాటి నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మహా చండీయాగం 'లో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ), మాధవి దంపతులు పాల్గొన్నారు. లోక కళ్యాణార్థం, మిర్యాలగూడ నియోజకవర్గం ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షిస్తూ చేపట్టిన మహా చండీయాగంను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పుర ప్రముఖులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రత్యేక పూజల అనంతరం ఎమ్మెల్యే దంపతులకు త్యాగ ప్రతిఫల తీర్థప్రసాదాలు అందజేశారు.

# కొనసాగుతున్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర

**ప్రారంభమైన తెలుగు రాష్ట్రాల స్థాయి మహిళా ఇన్విటేషన్ కబడ్డీ పోటీలు**

**పెన్ పహాడ్ ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):**



మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు శుక్రవారం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల స్థాయి మహిళా ఇన్విటేషన్ కబడ్డీ క్రీడలు ప్రారంభించారు. అంతకుముందు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి ఉత్సవ విగ్రహాలను తంగెళ్ళగూడెం గ్రామ పురవీధుల్లో డప్పు చప్పుళ్లతో, కోలాట ముత్యాల నడుమ వైభవంగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. రాత్రి 8:00 గంటలకు రవి మెలోడీస్ ఆధ్వర్యంలో డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ మొదుగు నర్సిరెడ్డి మాట్లాడుతూ గత మూడు రోజులుగా జాతర మహోత్సవము భక్తుల రాకతో సందడిగా నెలకొన్నదని అన్నారు. ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుంటున్నారని తెలిపారు. జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది తో పటిష్టమైన బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ గోపికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జూలకంటి వెంకట్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ గుర్రం అమృతా రెడ్డి, తంగెళ్ళగూడెం మాజీ సర్పంచ్ బాదే ఈశ్వరమ్మ ధర్మయ్య, దేశ గాని శ్రీనివాస్, వెన్న గోపిరెడ్డి, కీర్తి వెంకట్రావు, కీర్తి ఎలమంచయ్య, దిగుటి కృష్ణ సాయి, బిజీగ గోపి ,జాల సైదులు, గొట్టిపర్తి గోవిందు, బొమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి, అనంతుల ఆంజనేయులు షేక్ చాంద్ మునగవేటి వెంకటేష్ చేరాల బ్రహ్మచారి కొండమీది గోపి పందుల నాగరాజు దేవవరం ప్రభాకర్ రెడ్డి కొండమీది ఎర్ర గోపయ్య, వేద పండితులు వారణాసి భాస్కర్ శర్మ, దేవాలయ పూజారి బాదరబోయిన గోపయ్య, నలబోలు లింగారెడ్డి,వేణు గుడుపూరి రామకృష్ణ, శ్రీను వెంకన్న గోపి మధు గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 19 తుంగతుర్తిలో సంతు సేవలాల్ జయంతి ఉత్సవాలు



**తుంగతుర్తి, ఫిబ్రవరి 14, (ప్రజా జ్యోతి)**

ఈనెల 19న నియోజకవర్గ కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో సంత్ సేవలాల్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వహణ కమిటీ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ ఉత్సవాలకు స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్ హాజరవుతున్నట్లు తెలిపారు. కావున నియోజకవర్గం పరిధిలోని గిరిజనులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల కమిటీని ఎన్నుకున్నారు. ఈ మేరకు అధ్యక్షులుగా ఆంగోత్ సోమ్లా నాయక్, ఉపాధ్యక్షులుగా కాలు నాయక్, గుగులోతు రాజారాం నాయక్, ప్రధాన కార్యదర్శిగా గుగులోత్ కృష్ణ నాయక్, బానోత్ శ్రీను నాయక్, కోశాధికారిగా లాకావత్ నరసింహా నాయక్, గౌరవ అధ్యక్షులుగా ధారావత్ జమ్మిలాల్, లాకవత్ వెంకన్న, గుగులోతు కాల్ రామ్, గుగులోతు ఈరోజి, శ్రీనులను ఎన్నుకున్నారు.

# పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డీఎస్పీ

**గరిడేపల్లి,ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి):** వార్షిక తనిఖీలో భాగంగా శుక్రవారం గరిడేపల్లి పోలీస్ స్టేషన్ ను కోదాడ డిఎస్పిమామిళ్ళ శ్రీధర్ రెడ్డి తనిఖీ చేశారు.డీఎస్పీ కి ఎస్ఐ సిహెచ్.నరేష్ పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి,క్రైమ్ రికార్డులను తనిఖీ చేశారు.పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు.డయల్ 100 ఫిర్యాదులపై వేగంగా స్పందించాలన్నారు.సీసీ కెమెరాలు అవశ్యకత గురించి ప్రజలకు,వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలపై పోలీసులకు తీసుకోవాల్సిన చర్యల గురించి అవగాహన కలిగించారు.ఎవరైనా పోలీసుల సూచనలను బ్రేక్ చేస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు




తీసుకుంటామని హెచ్చరించారు.ఎస్ఐ చలికంటి నరేష్,ఎఎస్ఐ రాములు,హెడ్ కానిస్టేబుల్ లక్ష్మినారాయణ,రైటర్ లింగయ్య,కానిస్టేబుల్స్, మహిళా కానిస్టేబుల్ స్టేషన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# హెల్త్ మేళాలో పాల్గొన్న డిప్యూటీ డిఎంహెచ్ఒ డా,శిల్పిని

**భువనగిరి,ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి)**యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లో,ఆయుష్మాన్, ఆరోగ్య,మందిర్ కార్యక్రమం జిల్లాలో,ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ మేళ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న యాదాద్రి జిల్లా,ఉప వైద్య అధికారి డా, శిల్పిని మాట్లాడుతూ ఆరోగ్య మేళాలో ఇమ్యూ నై జే షన్ సామ్,చిల్డ్రన్,ఈ ఎన్ టి ఆప్తమాలోజి స్క్రీనింగ్ కంటి వైద్య పరీక్షలు,ఓరల్ డెంటిస్ట్ స్క్రీనింగ్,టీబీ,క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలను అందించడం జరిగిందని అన్నారు.అదే విధంగా ఆయుష్మాన్ కార్డులతో పాటు అభ (హెల్త్ ఐడి ) కార్డులు అంద జేశారు.టీబిస్క్రీనింగ్ మరియు,చికిత్స,జనాభా గణన,మరియు,కమ్యూనిటీ బేస్డ్ అసెస్మెంట్ చెక్‌లిస్ట్,(సీబీఏసీ ఆశ ఎన్సీ డి ఈ స్క్రీనింగ్, మరియు, చికిత్స,స్కిల్ సెల్ స్క్రీనింగ్ మరియు చికిత్సలు అందించారు.



యోగా,వ్యక్తిగత పరిశుభ్రత (ఋతు పరిశుభ్రతతో సహా),ఆహార వైవిధ్యం మరియు పోష కాహారం, రక్తహీనతతో సహా పదార్థ దుర్వినియోగం పొగాకు, ఆల్కహాల్ మరియు డ్రగ్స్, మానసిక ఆరోగ్యం సేవలపై ఆరోగ్యవిద్య ను అందించారు.

# యాదాద్రి ధర్మల్ ప్లాంట్ లో ప్రమాదం...

**- ఆరుగురికి గాయాలు**

**- వేస్ట్ ట్రీట్ మెంట్ ప్లాంట్ లో వేడి బూడిద పడి కాలిపోయిన శరీరాలు**

**దామరచర్ల, ఫిబ్రవరి 14,( ప్రజాజ్యోతి):** దామరచర్ల మండలంలోని వీర్లపాలెం వద్ద ఉన్న యాదాద్రి ధర్మల్ పవర్ ప్లాంట్ లో శుక్రవారం ప్రమాదం చోటు చేసుకుంది. ఆరుగురు కార్మికులు తాళ్ల వీరప్పగూడెం గ్రామానికి చెందిన ఎన్.సైదా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వికాస్ జస్వాన్, అడవిదేవులపల్లి చెందిన వై వెంకటేశ్వర్లు, దుబ్బ తండా చెందిన పాతులోతు రూప్లా, వీర్లపాలెం గ్రామానికి చెందిన రూపావత్ లింగ, రూపావత్ హాతీరామ్ ల పై ఒక్కసారిగా వేడి బూడిద పడటంతో తీవ్ర గాయాల పాలయ్యారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం రోజువారి కూలీలుగా ప్లాంట్లోకి పనికి వెళ్తున్నామని, పవర్ ప్లాంట్ లోని వేస్ట్ ట్రీట్మెంట్ ప్లాంట్లో పై యాష్ రిలీజ్ మిషన్ వద్ద పనిచేస్తుండగా, ఒక్కసారిగా మూత ఓపెన్ కావడంతో వేడి బూడిద మీద పడిందని తెలిపారు. ప్రమాదంలో గాయపడ్డ వారిని వెంటనే మిర్యాలగూడ పట్టణంలోని ప్రవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. వీరిలో లింగ, హాతిరాం, రూప్లా లకు తీవ్ర



గాయాలయ్యాయి. 30 శాతానికి పైగా గాయాలైనట్లు, ప్రాణాపాయం లేదని పేరు చెప్పేందుకు ఇష్ట పడని వైద్య సిబ్బంది తెలిపారు. ఈ ప్రమాద ఘటనపై వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నించగా వైటిపిఎస్ అధికారులు ఎవరూ స్పందించలేదు. ఈ సంఘటనపై వాడపల్లి పోలీసులను వివరాలు కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

## తెగుళ్ల ప్రమాదం పొంచివుంది...

## అధికారుల సూచనలు పాటించండి

**- జిల్లా వ్యవసాయ అధికారి పి. శ్రావణ్ కుమార్**

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 14,( ప్రజాజ్యోతి ):** వాతావరణ మార్పుల కారణంగా, ఇష్ట రాజ్యాంగా ఎరువులు పురుగుమందుల వినియోగం వలన తెగుళ్లు సోకే ప్రమాదం ఉందని, అధికారులు సలహాలు సూచనల మేరకే సాగు పద్ధతులు పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి పి.శ్రవణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస్ నగర్ వద్ద ఉన్న ఎం డి సి ఎం ఎస్ గోడౌన్లను, కేకే ట్రేడర్స్ చెరువుల దుకాణాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో తగినంత యూరియా నిల్వలు ఉన్నాయని, సోమ మంగళవారాలలో రెండు రాక్స్, ఈ నెలలో మరో 10 వేల మెట్రిక్ టన్నుల యూరియా రానున్నదని తెలిపారు. యూరియా అధికంగా వాడినట్లయితే పంట పొలాలలో చీడపీడలు అధికమై అగ్గి తెగులు,




కాండం తోలుచు పురుగు అధికమై పంట దిగుబడి తగ్గే అవకాశం ఉందని అన్నారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచన మేరకు ఎరువులు, పురుగుమందుల వినియోగం చేపట్టి అధిక దిగుబడులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ధీరావత్ సైదా నాయక్, రైతులు శేఖర్ రెడ్డి,హరిబాబు,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కబడ్డీ పోటీలకు ఇబ్రహీంపేట క్రీడాకారిణి ఎంపిక

**హాలియా,ఫిబ్రవరి14(ప్రజా జ్యోతి):** జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు హాలియా మున్సిపాలిటీ లోని ఇబ్రహీంపేట గ్రామానికి చెందిన షేక్ అయేషా ఎంపికైనట్లు కోచ్ అన్వర్ ఖాన్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ నెల 15 నుంచి 18 వరకు హర్యానా లో జరగబోయే 71 వ సీనియర్ మహిళ జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు.ఖేలో ఇండియా భారత మహిళా కబడ్డీ జట్టు శిక్షణ శిబిరమునకు ఎంపికై




గుజరాత్ రాష్ట్రం గాంధీనగర్ సాయి అకాడమీలో శిక్షణ శిబిరానికి ఎంపికైనది. జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన క్రీడాకారిణి అయేషా ను కోచ్ అన్వర్ ఖాన్ గ్రామ పెద్దలు అభినందించారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎంపికై జన్మ స్థలానికి గుర్తింపు తెచ్చే విధంగా ప్రతిభ కనబరిచి రాణించి పేరు ప్రఖ్యాతలు తేవాలని హాలియా పట్టణ ప్రజలు ఆశాభావం వ్యక్త పరిచారు.

# అక్కంపల్లి రిజర్వాయర్‌లో ...

**(మొదటిపేజీ తరువాయి)**




ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాను సార్ దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి ఘటన స్థలాన్ని పరిశీలించి జాలర్లతో కోళ్ల కళేబరాలను బయటకు తీయించారు.

**కోళ్లు పడేసిన వ్యక్తి అరెస్ట్...**

**ప్రజలు ఎవరరూ ఆందోళన చెందవద్దు**

**దేవరకొండ ఏఎస్పి మౌనిక**

పీఏ పల్లి మండలం అక్కంపల్లి రిజర్వాయర్ లో చనిపోయిన కోళ్ళను వేసిన నిందితుడు రమావత్ రాయమల్లును పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. నిందితుడి వివరాలను శుక్రవారం సాయంత్రం దేవరకొండ ఏఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఎస్పి మౌనిక వెల్లడించారు. పీఏ పల్లి మండలం పడమటి తండాకు చెందిన రాయమల్లు తన పౌల్ట్రీ ఫార్మ్ లో చనిపోయిన 60 కోళ్లను గురువారం రోజు ఏకేబిఆర్ రిజర్వాయర్ లో పడవేసినట్టు చెప్పారు. శుక్రవారం రిజర్వాయర్ లో చనిపోయిన కోళ్లు కల్పించడం తో స్థానికులు విషయాన్ని అధికారులకు సమాచారం అందించారు. ఈ రిజర్వాయర్ నీటినే నల్లగొండ జిల్లాలోని పలు గ్రామాలకు, హైదరాబాద్ జంట నగరాలకు తాగునీరుగా అందిస్తున్నారు. దీంతో బర్డ్ ఫ్లూ తో చనిపోయిన కోళ్లను రిజర్వాయర్ లో పడేసినట్లు వార్తలు రావడంతో ఈ జలాలను సేవించిన వేలాదిమంది ప్రజలు ఆందోళన చెందారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి విచారణకు ఆదేశించగా.. ఎస్పీ శరత్ చంద్ర పవార్ నిందితులను పట్టుకునేందుకు ఆదేశించారు. దీంతో ప్రత్యేక టీములతో విచారణ చేపట్టినట్లు ఏఎస్పి మౌనిక తెలిపారు. పోలీసులు రెండు టీంలుగా విడిపోయి పౌల్ట్రీ ఫామ్ లను తిరిగి రెండు గంటల్లో నిందితుడు పడమటి తండాకు చెందిన రాయమల్లుగా గుర్తించారు.

నిందితుడిపై 123, 223 సెక్షన్ ల ప్రకారం కేసు నమోదు చేసాం అని ఆమె తెలిపారు.రిజర్వాయర్ లోని నీటిని శుద్ధిచేస్తున్నాం అని ఆమె పేర్కొన్నారు. రిజర్వాయర్ లోని నీటిని త్రాగిన ప్రజలెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె చెప్పారు. నీటిని శుద్ధి పరిచి సరఫరా చేసినట్లు వెల్లడించారు. నిందితుడిని రిమాండ్ కి తరలించామని తెలిపారు.